క్లుప్తంగా

సీఎంను కలిసిన సింగిల్‌విండో అధ్యక్షుడు



సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన జగదీశ్వర్‌రెడ్డి

ఎన్‌పీకుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ని పుట్టపర్తి విమానాశ్రయం లో సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి కదిరి నియోజకవర్గం పరిస్థితులపై ఆరా తీశారని, ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని రావాలని చెప్పినట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం 37వ వార్డుకు చెందిన 10 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

ధర్మవరం రూరల్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కేతిరెడ్డి సుప్రియ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం ఆమె పట్టణంలోని 10వ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యర్రగుంట భాగ్యలక్ష్మి, కౌన్సిలర్ పెనుజూరి నాగరాజు, నాయకులు క్రిష్టాపురం జహీర్ అహమ్మద్, షాహిన్నా, బోయ నరసింహులు, వడ్డే శీనా, సాదిక్ పాల్గొన్నారు.

కేతిరెడ్డికి ప్రబోధ సేవాసమితి మద్దతు



ఎమ్మెల్యే కేతిరెడ్డికి మద్దతు తెలుపుతున్న ప్రబోధ సేవా సమితి సభ్యులు

ధర్మవరం అర్బన్: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఆయనకు మద్దతుగా ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు నిలిచారు. స్థానిక ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో శనివారం ధర్మవరం నియోజకవర్గంలో ఉండే ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలిసి తమ మద్దతు తెలిపారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ధర్మవరం కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆచారి, సభ్యులు నటరాజు, నాగేంద్ర, రంగా, భాస్కర్, కేతా నారాయణ, సురేష్, బాలకృష్ణ, ప్రసాద్, వెంకటరమణ, మల్లికార్జున, రామచంద్ర, నటరాజ్, శివ, కేశవ, చంద్రశేఖర్, నాగభూషణం, తరుణ్, అశోక్, రాజేష్, ప్రశాంత్, చెన్నప్ప, భువనేశ్వరి, బాలమ్మ, ఇందూ, చందూ, శివమ్మ, కృష్ణవేణి, రాజేశ్వరి, మంజుల, సంధ్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా నీరాజనం



ధర్మవరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



రాఘవంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- కేతిరెడ్డి ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన

ధర్మవరం: పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ప్రజలు అడుగడుగునా జనం నీరాజనాలు పలుకుతున్నారు. మహిళలు మంగళహారతులతో, గుమ్మడి కాయలతో దిష్టి తీస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. శనివారం పట్టణంలోని 25,26,27,28వ వార్డులో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇళ్లు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇందుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. స్థానిక ఎర్రగుంట వైజంక్షన్ సర్కిల్ నుంచి ఎల్‌సీకేపురం, వైఎస్సార్ కాలనీ, ఇందిరమ్మ కాలనీల మీదుగా కేతిరెడ్డి చారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన రెండు పర్యాయాల్లో పట్టణంలో 25 వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. పట్టణానికి అతి చేరువలో లక్షల విలువైన ఇంటిస్థలాన్ని అక్క చెల్లెమ్మలకు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీలలో మౌళిక వసతులను కల్పించి అభివృద్ధి చేస్తామన్నారు. టీడీపీ హయాంలో ఒక్క ఇంటి పట్టా కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు మేడాపురం సూరి, సరితాల బాష,మేడాపురం వెంకటేశ్, రాయపాటి రామకృష్ణ, గడ్డంరంగ, గోరకాటి పురుషోత్తంరెడ్డి, నీలూరి ప్రకాష్, కోటిరెడ్డి బాలిరెడ్డి, చిల్లావారి భాస్కర్‌రెడ్డి, మాసపల్లి సాయికుమార్, పెనుజూరు నాగరాజు, కృష్ణాపురం జమీర్ అహ్మద్, సరితాల ఆశాబీ, గజ్జల శివ, బడన్నపల్లి కేశవరెడ్డి, ఎస్పీబాష, చింతా భాస్కర్‌రెడ్డి, సుభాన్, గడ్డంకుమార్, బొంత సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలుపు తట్టి సంక్షేమాన్ని అందించాం

బత్తలపల్లి: లబ్ధిదారుల ఇంటి తలుపుతట్టి వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం రాఘవంపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పథకాలు నేరుగా ఇంటికే వస్తాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పథకాలు కాదు కదా కనీసం సర్టిఫికెట్ కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. పాలనలో గత ప్రభుత్వాలకు, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలన్నారు. టీడీపీ ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకొని వచ్చినా వచ్చే ఎన్నికలలో విజయం సాధించేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. అంతకు ముందు గ్రామంలో నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి, సర్పంచు చెడిపోతుల గోపాల్, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ, పూలు చల్లుకుంటూ ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డితోపాటు స్థానిక నాయకులు యర్రభూమి రంగారెడ్డి, శివారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, చెడిపోతుల రామకృష్ణ, కాటమిరెడ్డి, కపాడం కాటమయ్య, మందల నరసింహులు, శేఖరప్ప, నరేంద్ర, చంద్రశేఖర్, రంగనాథరెడ్డి, చెడిపోతుల రవితేజ, సుధీర్‌రెడ్డి, కాటమయ్య, నాగరాజు, రాఘవేంద్ర, డీలర్ సంజీవరెడ్డి, దేవనాథ్‌రెడ్డి, మహేష్, జగదీష్, ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి



'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని కూలీలను కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్‌అహ్మద్

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్‌అహ్మద్

గాండ్లపెంట: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు సంక్షేమ సారథి జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్‌అహ్మద్ ప్రజలను కోరారు. శనివారం ఆయన మద్దివారిగొంది పంచాయతీ కమతంపల్లి, దళితవాడ, మద్దివారిగొంది, కోటపల్లి, దాసరివాండ్లపల్లి, వేపరాల పంచాయితీలోని సీఎంతండా, తాళ్లకాల్వ, కురుమామిడి పంచాయితీ రెక్కమాను, పాయకట్టు, పాతలవాండ్లపల్లి, గాజులవారిపల్లి పెద్దతండా,ఎన్‌జీతండా, కల్లుబావితండా, సామాలగొంది, సోమయాజులపల్లి, మలమీదపల్లిలో ప్రచారంతో పాటు రోడ్డు షో నిర్వహించారు. ఈ నెల 13న జరిగే సాధారణ ఎన్నికలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మ 'ఫ్యాన్'గుర్తుకు ఓటు వేసి అత్యధిక మైజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా, పార్టీ మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ తాతం జగన్మోహన్‌రెడ్డి, కన్వీనర్ గజ్జులరవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్‌లు నాగభూషణంరెడ్డి, బుక్యారవీంద్రనాయక్, రమణానాయక్, బుక్యాశాంతమ్మ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, దామోదర్‌రెడ్డి, రాష్ట్రబీసీ కార్యదర్శి నరసింహాగౌడ్, మాజీ సర్పంచ్ మాలే గంగాద్రి, మైనార్టీకన్వీనర్ బహువుద్దీన్, మాజీ డైరెక్టర్‌లు పురుషోత్తంరెడ్డి, అన్నదాత రామిరెడ్డి, గోపాల్‌నాయక్, ఆంజనేయులునాయక్, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, అమృతనాయుడు, పవన్‌కుమార్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, చంద్రశేఖరనాయుడు, వెంకటసుబ్బయ్య, మల్లికార్జున, రామాంజులరెడ్డి, రామకృష్ణారెడ్డి, పోతినేని చలపతి, వైస్ ఎంపీపీ భారతిప్రతాపరెడ్డి, అమానుల్లా, మాజీ వైస్ ఎంపీపీ ఆదెప్పనాయుడు, కోఆప్షన్ సభ్యుడు అమీర్‌ఖాన్, డైరెక్టర్ అమానుల్లా, వైస్ సర్పంచ్‌లు ఫఖృద్దీన్, సైదు, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వైఎస్సార్‌సీపీ ప్రచారం

బత్తలపల్లి: చెన్నరాయపట్నం, అప్పరాచెరువు, బత్తలపల్లిలో శనివారం వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బోయ శాంతమ్మలను గెలిపించాలని విన్నవించారు. మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, గొల్లపల్లి నరసింహారెడ్డి, వెంకటరంగారెడ్డి, ఎం.చెర్లోపల్లి ప్రతాప్‌రెడ్డి, సర్పంచు చెడిపోతుల గోపాల్, బండి వీరనారప్ప, బిల్లే సూరీ, యోగానంద ఆచారీ, నారాయణ పాల్గొన్నారు.

రామగిరి: ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శనివారం పేరూరు పంచాయతీలోని కురుగుండ్ల కాలనీ, పేరూరులో ఎంపీపీ మీనుగ నాగరాజు, సర్పంచ్ రాజేష్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.

ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శ్రీసాయికృప జూనియర్ కళాశాలలో శనివారం పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివరామిరెడ్డి పర్యవేక్షించారు. ఎన్నికల విధుల్లోనున్న ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా పీఓలు, ఏపీఓలు ఇతరత్రా సిబ్బందికి పట్టణంలోని షిర్డీసాయిబాబా కల్యాణ మండపంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

61 మంది వలంటీర్ల రాజీనామా

బత్తలపల్లి: వలంటీర్లను కించపరుస్తూ మాట్లాడడం, తమను వేధింపులకు గురి చేయడాన్ని నిరసిస్తూ మండలంలో 61 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పోట్లమర్రి, మాల్యవంతం, సంజీవపురం పంచాయతీలకు చెందిన వలంటీర్లు ఎంపీడీఓ శివనాగ ప్రసాద్‌కు రాజీనామా పత్రాలను అందజేశారు. ఇదిలా ఉండగా మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలో 200 మంది వలంటీర్లుండగా అందరూ రాజీనామా చేశారు.

మద్యం రవాణా, నాటుసారా తయారీపై నిఘా

ధర్మవరం అర్బన్: మద్యం రవాణా, నాటుసారా తయారీపై నిఘా పెట్టాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని సెబ్ పోలీస్‌స్టేషన్‌ను శనివారం తనిఖీ చేశారు.

వడదెబ్బతో వృద్ధురాలి మృతి

చెన్నేకొత్తపల్లి: నాగసముద్రం గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు వడదెబ్బతో శనివారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. దళితవాడకు చెందిన ముత్యాలమ్మ (70) ఎండ తీవ్రత తాళలేక మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సుధారాణి ఓబుళేసు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి రూ.5 వేలు అందజేశారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు మేలు



కుంటిమద్దిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, కార్యకర్తలు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: పెత్తందార్లను నమ్మి మోసపోవద్దు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తే ప్రతి ఇంటికీ మేలు జరుగుతుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కుంటిమద్ది, శ్రీహరిపురం, సుద్దకుంటపల్లి, శేషంపల్లి, చెర్లోపల్లి, పోలేపల్లి, పాపిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదేళ్లు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారు.. ఈ ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 30 ఏళ్లుగా చుక్క నీరులేక కళ తప్పిన పేరూరు డ్యాంకు కృష్ణా జలాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. గతంలో పరిటాల కుటుంబం మంత్రులు, ఎమ్మెల్యేలుగా పని చేసినా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దోచుకుని, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రం గ్రామాల్లోకి వచ్చి మేం అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ ప్రజలను మభ్యపెడతారన్నారు. డ్వాక్రా, రైతు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన టీడీపీ.. ప్రజలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. మోసం చేసిన చరిత్ర టీడీపీ వారిదే అన్నారు. అయితే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. దేశంలోనే ఎక్కడా లేనటువంటి వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ఉదయాన్నే ఇంటి వద్దకే పింఛన్లు అందించామన్నారు. అదే విధంగా కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా సీఎం జగనన్న చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేరూరు డ్యాంను మూడు సార్లు కృష్ణా జలాలతో ఇప్పటికే రామగిరి, కనగానపల్లి మండలాల్లో సోలార్‌ప్లాంట్‌కు రైతులు భూములిచ్చారని వెల్లడించారు. త్వరలోనే ఈ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. వేల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. రామగిరి బంగారు గనులు తెరిపించేందుకు సన్నాహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. త్వరలోనే గనులను తెరిపించి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో మాయమాటలు చెప్పి ప్రజలను మరోసారి ప్రజలను మోసగించేందుకు టీడీపీ నాయకులు వస్తున్నారన్నారు. వీరికి గట్టిగా బుద్ధి చెప్పాలని సూచించారు. మరోసారి వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను, ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కర్రా హనుమంత రెడ్డి, సర్పంచులు రాజేష్, సిద్ధన్న, చెన్నకేశవరెడ్డి, నరేంద్ర, ఓబిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, ఆదిరెడ్డి, వెంకటరెడ్డి, సుబ్రహ్మణ్యం, రామకృష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, సాకే ఆది, జనార్ధన్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు



ఆత్మకూరులో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: సంక్షేమ పథకాలతో జగనన్న పేదల జీవితాల్లో వెలుగులు నింపారని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆత్మకూరులో శనివారం ఆయన ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వర్థ తదితరులతో కలసి ప్రచారం నిర్వహించారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, సర్పంచ్ శెట్టిపల్లి వెంకటనారాయణరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, యువజన మండల అధ్యక్షులు సిద్దే మోహన్‌రెడ్డి, ఓబిరెడ్డి, అశ్వర్థరెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, సల్లాపురం బాల రమణారెడ్డి, సిద్దే ఆదిరెడ్డి, తిమ్మారెడ్డి, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



టీ.ఎస్.పల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



చిప్పలమడుగులో ప్రచారం చేస్తున్న నాయకులు



కుంటమరవలో ప్రచారం చేస్తున్న ఇస్మాయిల్, అఖిల్, ఎంజీ రెడ్డి



యర్రదొడ్డిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు వజ్రబాస్కర్‌రెడ్డి, కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి ఓటర్లను కోరారు. చిప్పలమడుగులో శనివారం వైఎస్సార్‌సీపీ నేత ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, కాళసముద్రం మాజీ సర్పంచ్ ఇంద్రప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, సర్పంచ్ చలపతినాయక్ పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: వైఎస్సార్‌సీపీని ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేత బాలక్రిష్ణనాయుడు ప్రజలను అభ్యర్థించారు. శనివారం టీ.ఎస్.పల్లి పంచాయతీలో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి లతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. స్థానిక సర్పంచ్ లక్ష్మీప్రసన్న, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, వాటర్‌షెడ్ చైర్మన్లు ఓబుళరెడ్డి, బయారెడ్డి, క్రిష్టారెడ్డి, గ్రామకన్వీనర్లు వెంకటేశ్వర్లు, అస్లం, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, ఉపసర్పంచులు భాస్కర్‌రెడ్డి, హిదాయతుల్లా, సామిరెడ్డి, స్థానిక నాయకులు మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆంజన్‌రెడ్డి, వెంకటరెడ్డి, సూర్య, పురుషోత్తం, రాజారెడ్డి, అల్లాబక్షు, తిరుమలనాయుడు, బుల్లెట్‌బాబా, శేఖర్‌నాయుడు, సత్యనారాయణరాజ్, హరిహరప్రసాద్‌రెడ్డి, సిద్దారెడ్డి, రామచంద్ర, పుల్లారెడ్డి, కిష్టా, రెడ్డప్ప, వెంకటేష్‌పాల్గొన్నారు.

తనకల్లు: జగనన్నతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తనయుడు బీఎస్ అఖిల్, ప్రముఖ పారిశ్రామికవేత్త, యువనేత ఎంజీ రెడ్డి అన్నారు. నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్‌తో కలిసి కుంటమరవ, పెద్ద కడపలవాండ్లపల్లి, బండ్రేపల్లి, గొళ్లవారిపల్లి, హరిజనవాడ, దుగినేపల్లి, గణాధివారిపల్లిలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్ 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, లాయర్ ఫైజుల్లా, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ డీ. సరస్వతీ, ఏడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మీ, నాయకులు మాధవరెడ్డి, చిదానందరెడ్డి, శంకర్‌రెడ్డి, జంగంరెడ్డి, రమణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బయారెడ్డి, దేశాయి భక్తవత్సలరెడ్డి, శ్రీనివాసులునాయుడు, బైక్ భాస్కర్‌రెడ్డి, గణేష్ రెడ్డి, సంజీవరెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీకంఠారెడ్డి, సమరసింహారెడ్డి, రామ్‌దేశాయ్, వినోద్, అమాన్, బీఎస్ కలాం, నాగభూషణరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, తబ్రేజ్, బీఎస్ నిజాం, రామకృష్ణ, మహేంద్ర, రఫీ, హరి, చాంద్‌బాషా, రెడ్డిశేఖర్‌రెడ్డి, బీరప్ప, లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, నాగార్జునరెడ్డి, రామమోహన్‌రెడ్డి, వాల్మీకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: యర్రదొడ్డి లో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కదిరి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, లీగల్ సెల్ జోనల్ అధ్యక్షులు లింగాల లోకేశ్వరెడ్డి, జేసీఎస్ కన్వీనర్‌లు లింగాల మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లచెరువు: బందార్లపల్లి, కల్లిపల్లి, పాపవాండ్లపల్లి, యర్రగుంటపల్లిలో శనివారం ఎంపీటీసీ జొన్నా సుజాత, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తవళం నాగభూషణ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు కల్లిపల్లి శ్రీనివాసులు,ఆకుల శ్రీనివాసులు, ఎ.లక్ష్మిపతి, మణికంఠ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ అనిత బసిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, నాయకులు పోలం మాధవరెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, బావాఖాన్, పోలం సూర్యశేఖర్‌రెడ్డి, మంజునాథ నాయుడు,మణికంఠ, మల్లికార్జున, డి.వెంకటరమణ, చిన్నపల్లి హరి, ఈశ్వరయ్య, రెడ్డెప్ప, ఖాసీం, రాంకిషోర్‌రెడ్డి, చెన్నక్రిష్ణ, పాప రాజశేఖర్, ప్రసాద్,రమణ, రామశెట్టి, దివాకర్,వెంకటేష్, వెంకట రమణ,శేఖర్,శివప్ప, ఈశ్వరయ్య,ఆదెప్ప, లక్ష్మయ్య, వెంకటరమణ నాయక్, హనుమంతు నాయక్,గణేష్ పాల్గొన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers ,TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Maqbool B S**, Door No. 9-160-4, Madanapalli Road, Kadiri, Sri Sathya Sai District, Andhra Pradesh - 515 591.

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**
(Independent candidates should write "Independent" here)

Name of Election : **General Elections HOP / AP LA - 2024**

Name of Constituency : **161- KADIRI ASSEMBLY CONSTITUENCY.**

I, **Maqbool B S** (name of candidate), A candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Pending criminal cases			Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence (s) & punishment imposed
1	Not applicable	Cr.No.344/2023 of Kadiri Town Police Station	Sec. 188, 341 r/w 34 IPC and Sec.3 of Public Property Damage Act; (1) Diso bedience to order duly promulgated by public servant; (2) Wrongful restraint; (3) Acts done by several persons in furtherance of common intention; (4) Mischief of causing damage to public property:	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election to council of states or election to legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.
Note: (i) Details should be given separately for each case in separate rows.
(ii)The matter in newspapers should be in font size of at least 12. **Sd/- Maqbool B S**